మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రైతులకు, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సూచన**

**కంది, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కంది సొసైటీ చైర్మన్ దొడ్ల ప్రభాకర్‌రెడ్డి, డిసిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డిలు సూచించారు. శనివారం మండల కేంద్రమైన కందితో పాటు మండలంలోని కలివేముల, ఇంద్రకరణ్, చిదురుప్ప గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డిలు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 రూపాయలు, కామన్ గ్రూడ్ ధాన్యానికి 2040 రూపాయలను అందుకోవచ్చన్నారు. మధ్య దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోని తాము పండించిన వరి పంటను విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, కంది సర్పంచ్ విమల వీరేశం, గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపిపి, జడ్పీటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ల విద్యార్థులకు దుప్పట్లు వెంటనే పంపిణీ చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్5 ప్రభాతవార్త:** జిల్లాలోని హాస్టళ్లలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం దుప్పట్లు పంపిణీ చేయకపోవడంతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని నిద్రిస్తున్నారని, హాస్టళ్ల విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని హాస్టళ్లకు సొంత బిల్డింగ్‌లు లేకపోవడంతో అద్దె భవనాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ నిద్రించడానికి బెడ్ షీట్స్, దుప్పట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడంతో నేలపై పడుకుంటున్నారన్నారు. అలాగే మెస్, కాస్మోటిక్ ఛార్జీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మెస్ చార్జీలు పెంచి విద్యార్థులను సమస్యల నుండి బయటపడేలా చూడాలని అన్నారు. లేదంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. వెంటనే హాస్టళ్లలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



రాహుల్ గాంధీతో కలిసి నడుస్తున్న పిసిసి అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రుల దృశ్యం

## మండలం నుంచి ప్రారంభమైన జోడో యాత్ర

**-పాల్గొన్న రేవంత్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ**

**చౌటకూరు, నవంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న భారత్ జోడో యాత్ర శనివారం ఉదయం మండలం నుంచి అల్లాదుర్గం మండలం వైపు కొనసాగింది. ఉదయం 6గం టలకు చౌటకూరు టీ పాయింట్ నుంచి ప్రారంభమైన యాత్రలో రాహుల్ గాంధీతో పాటు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దమోదర్ రాజనర్సింహ, చౌటకూరు సర్పంచ్ వీర మణి మొగులయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు వరకలరమేష్, ఉపాధ్యక్షులు అబేద్ హుస్సేన్, పంతులు శ్రీనివాస్, ముదిరాజ్, రామాగౌడ్, కైసర్, రఘు తదితరులు రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్ర చేశారు.

## ఆస్పత్రుల్లో రోగుల రికార్డులను పదిలంగా ఉంచాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, నవంబరు 5, ప్రభాతవార్త:** ఆసుపత్రుల్లో చికిత్స అందుకున్న రోగుల రికార్డులను పధిలంగా ఉంచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శశిధర్‌రెడ్డి సూచించారు. శనివారం సుప్రీం కోర్టు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, పాన్ ఇండియా ఆధ్వర్యంలో మండలంలోని చిట్కుల్ గ్రామ పరిధిలోని మహేశ్వర మెడికల్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎశరత్, జిల్లా ఎస్పీ యం రమణకుమార్‌లు పాల్గొన్న కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆస్పత్రులలో పదిల పర్చిన రికార్డులు కేసుల పరిష్కారానికి ఉపయోగపడే అవకాశాలు ఉంటాయన్నారు. రోగుల విషయంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. డాక్టర్లపై దారులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ యం రమణకుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో నిర్మాణ రంగ కార్మిక లబ్దిదారులకు ఆయా పథకాల ద్వార ఆర్థిక సహాయంతో పాటు మహిళలకు ఆసరా పించన్‌లను అతిథులు అందచేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తి హనుమంత్‌రావు, ఆర్డీఓ నాగేశ్, మహేవ్వర మెడిక్ కళాశాల డైరెక్టర్ కృష్ణారావు, డీన్ సవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ ఏడిపై చర్యలకు ఎస్ఎఫ్ఐ డిమాండ్




ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల ఏడిపై చర్యలు తీసువాలంటూ ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

**సంగారెడ్డి టౌన్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏడి నారాయణరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు రమ్య డిమాండ్ చేశారు. పట్టణ శివారులోని ఎంఎన్ఆర్ యూనివర్సిటీ ముందుర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు రమ్య మాట్లాడుతూ మహిళల వసతి గృహంలోని గదుల్లోకి వెళ్లి మగ అధికారులు ఎలా తనిఖీ చేస్తారని ప్రశ్నించారు. మహిళల పట్ల దురుసుగా, అసభ్యంగా వ్యవహరిస్తున్న ఏడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, జిల్లా కమిటి సభ్యులు రవి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వైద్యాధికారి విచారణ

**అక్కన్నపేట,నవంబరు5,ప్రభాతవార్త**

**'వార్త' ప్రభావం**

గిరిజన మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యసేవలు అందించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని నిత్యం పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేసేలా వైద్యసిబ్బందితో పాటు ఆశా కార్యకర్తలు విధులను నిర్వర్తిం చాలని జాతీయ ఫెక్టార్ బార్ డిసీస్ కంట్రోల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రభాకర్ వైద్య సిబ్బందికి సూచించారు.ఇటీవల అక్కన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ లో భగ్గుమన్న ప్రజారోగ్య శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన వైద్యాధి కారులు శనివారం విచారణ చేపట్టి వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే మందులను కాల్చిన అంశంపై వివరాలను వివరిస్తూ అవి మందులు కావని కేవలం గర్భనిరోధక మాత్రలు మాత్రమేనని సర్ధి చెప్పారు. అలాగే గతంలో ఆసుపత్రిలో పని చేసి తొలగించబడ్డ మిట్టపల్లి చంద్రయ్య ఇచ్చిన సమా చారంపై స్పందిస్తూ అతనిపై అవసరమైతే కేసు పెడుతామని భయభ్రాంతులకు గురి చేసేలా హెచ్చరించినట్లు చంద్రయ్య వాపోతు చెప్పారు.ఈ విచారణ కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న,కోహెడ వైద్యాధికారి డాక్టర్ విజయ్‌రావు, ఆసుపత్రి సిబ్బంది విజయలక్ష్మి,సతీష్ జమీరుద్దీన్ తదితరులన్నారు.



ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న వైద్యాధికారి ప్రభాకర్

# తెలంగాణ రాష్ట్రం దేశానికే ధాన్యాగారం

**ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం దేశానికే ధాన్యగారంగా మారిందని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం రోజున సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో వరిధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వరిధా న్యం ఉత్పత్తి పెరుగతూ వస్తుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నల కోసం రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు,కాళేశ్వరం ప్రాజెక్టు,మిషన్ కాకతీయ ద్వార చెరువుల పునరుద్దరణ,వాగులు, నదులపైచెక్‌డ్యాంల నిర్మాణం వల్ల రాష్ట్రంలో ప్రత్యక్షంగా,పరోక్షంగా భూగర్భ వనరులు అభివృద్ది చెంది రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కోటిమెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందన్నారు.రాష్ట్రం ఏర్పడే నాటికి జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం పండేదని, ప్రస్తుతం ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందన్నారు. రైతు బాదలు ఎరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంఘానికి 24గంటల ఉచిత కరెంట్ అందించడం వల్ల ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు అధిక పంటలు ఉత్తత్తి చేసుకుంటున్నామన్నారు.గతంలో యాసంగిలో వరి సాగు చేస్తే వెనక మడి ఎండకుండా ఉండేది కాదని,నేడు ముఖ్యమంత్రి చొరవతో రెండు పంటలు బంగారంలా పండుతున్నాయని సంతోష ం వ్యక్తం చేశారు.ఏకాలంలోనే రైతులు వర్షాల కోసం ఆకాశాన్ని చూసేవారని కాని ఇప్పుడు వర్షాలతో సంబంధం లేకుండా కాళేశ్వరం జలాలను తెచ్చుకున్నామన్నారు.కొంత మంది పనికి మాలిన వారు హైదరాబాద్‌లో కూర్చుని కాళేశ్వరం ఫలితం రాలేదని ఎద్దేవా చేస్తున్నారని,ఎద్దేవా చేసేవారు ఒక్క సారి గ్రామలకు వచ్చి రైతులను అడిగితే తెలుస్తుందన్నారు.రంగనాయక్ సాగర్ ప్రాజెక్టు ద్వార చెరువులు కుటంలు నింపుకుంటున్నామని గుర్తు చేశారు.ఇక రైతులు పండించిన వరిధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 2060కి పెంచిందని,రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొను గోలు కేంద్రాలలోనే పండించిన ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందా లన్నారు.ధాన్యం అమ్మిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమచేయనున్నట్లు స్పష్టం చేశారు.ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేయాలి తప్పితే రజకీయాల కోసం పనిచేయద్దని హితవు పలికారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాష్ట్రంలో వ్యవసా రంగంలో సాధించిన ప్రగతిని చూసి ఓర్వలేక బిజెపి రైతుల బావులకు మీటర్లు పెట్టి బిల్లులు ంపాలని చూస్తుందని, అలా చేసే రాష్ట్రాలకు 30వేల కోట్లు ఆఫర్ చేస్తుందన్నారు.పక్కరాష్ట్రఆల ముఖ్యమంత్రులు రైతుల మోటర్లకు మీటర్లు బిగించడానికి ఒప్పుకుని వేల కోట్లు కేంద్రంనుండి తీసుకున్నారని కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 65లక్షల మంది రైతుల సంక్షేమమే తన ద్యేయంగా కేంద్రం నుండి వచ్చే వేల కోట్లను వదులుకుని కేంద్రంతో పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు.రైతులు అధిక లాభాలు వచ్చే పంటలు సాగు చేసుకోవాలని ఆయిల్‌ఫామ్‌తో అధిక లాభాలు వస్తాయని గుర్తు చేశారు.ఈ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడి సైతం అందిస్తుం దన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఉండేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్డీవోలు, తహశీల్ధార్‌లు మార్కెట్ చైర్మెన్లు,ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చింతాప్రభాకర్



వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కెట్ కార్యాలయంలో డిసిసిబి (సొసైటి) అధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతాప్రభాకర్, మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యంలు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతాప్రభాకర్ మాట్లాడుతూ రైతులు ధాన్యానికి ధర లేక ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వమే కొనే విధంగా ఈ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు అన్ని రకాలుగా రైతుబంధు, రైతుభీమా, రైతులకు 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించే ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. ధాన్యాన్ని తీసుకోని సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బును జమ చేయాలని సొసైటి అధికారులకు సూచించారు. రైతులు కూడా ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకుని తేమ లేకుండా తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతుల తరపున సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపిడివో పూజ, సొసైటి చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పాండునాయక్, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, ఎంపిటిసిలు సునిత సుధాకర్, అల్లం లలిత, అహ్మద్, ఆర్ఐ గణేష్, ఎంపివో నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, కార్యదర్శి ఆరిఫోద్దిన్, సొసైటి డైరెక్టర్లు విఠల్‌రెడ్డి, మోతిసింగ్, సర్పంచులు ఏసయ్య, హన్మంత్‌రెడ్డి, నరేష్‌గౌడ్, రాములు, సీనియర్ నాయకులు అమరేందర్‌రెడ్డి, శ్రీహరి, సలావొద్దిన్, కౌన్సిలర్లు వీరేశం, విద్యాసాగర్‌రెడ్డి, విజయ్, నభిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**వెల్దుర్తి, నవంబర్5 ప్రభాతవార్త:** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రుల ఆధ్వర్యంలో గల చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను వదలడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కుడి చెరువులో 2 లక్షలు, దేవతల చెరువులో 4 లక్షల చేప పిల్లలను వదలడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి కాళేశ్వరం నీళ్లు రాగానే వరి పంటల్లాగానే, గంగపుత్రులు చేపలను పెంచి వాటిని విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో ఆస్కారం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే వంద శాతం సబ్సిడీతో ఉచితంగా గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ చేప పిల్లలను గంగ పుత్రులు చెరువుల్లో పెంచి వాటిని విక్రయించి ఆర్థికంగా ఎదగాలన్నారు. రాబోయే రోజుల్లో చేప పిల్లల పెంపకం, మార్కెటింగ్‌పై గంగపుత్రులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మత్స్యశాఖ ఏడీ రజిని మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1617 చెరువులు ఉన్నాయని, మొత్తం 5 కోట్ల 4 లక్షల చేప పిల్లలను విడుదల చేయడమే లక్ష్యమని తెలిపారు. అందులో భాగంగా ఇప్పటి వరకు 4 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువుల్లో వదలడం జరిగిందన్నారు. హకీంపేట చెక్‌డ్యాంలో సైతం త్వరలోనే చేప పిల్లలను వదలడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు, గంగపుత్రులు చేప పిల్లలను ఉచిత చేప పిల్లలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, అశోక్‌గౌడ్, సర్పంచి అశోక్‌రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వరచారి, తహశీల్దార్ సురేష్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, గంగపుత్రులు బాలరాజ్, పరమేష్, నగేష్, యాదగిరి, నర్సింలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రజిని

# జిబి సింద్రోమ్ వ్యాధితో కొట్టుమిట్టాడుతున్న విద్యార్థి

**-వైద్య ఖర్చుల నిమిత్తం రూ.9 లక్షల ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే**

**హావేళిఘనపూర్, నవంబర్5 ప్రభాతవార్త:** ప్రాణాంతకమైన జిబి సింద్రోమ్ వ్యాధితో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సాప ఉదయ్ కిరణ్ ఇంటర్ బైపీసీలో 980 మార్కులు సాధించి మెడిసన్ సాధించాలనే సంకల్పంతో హైదరాబాద్‌లోని నారాయణగూడలోని శ్రీ చైతన్య కాలేజీలో నీట్ కోచింగ్ తీసుకుంటున్నాడే. హావేళిఘనపూర్ మండలంలోని గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాప సాయిలు, భారతిల కుమారుడు ఉదయ్ కిరణ్ అనే అబ్బాయికి అనుకోకుండా ప్రాణాంతకమైన జిబి సింద్రోమ్ అనే వ్యాధి సోకడంతో కాళ్లు, చేతులు, మొత్తం శరీరం పనిచేయక చచ్చుపడి ఆపస్మారక స్థితికి వెళ్లడం జరిగింది. సాప సాయిలు కుమారుని విషయం మండల నాయకులు మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఉన్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలియజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెంటనే స్పందించి తన వ్యక్తిగత కార్యదర్శి రాజశేఖర్‌ను అప్రమత్తం చేసి హుటాహుటిన ఆసుపత్రికి పంపి నేను మీకు అండగా ఉన్నానని సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి అడ్మిట్ చేయించారు. ఆ యొక్క జిబి సింద్రోమ్ వ్యాధికి ఎంత ఖర్చు అయినా సరే నేను ఉన్నానని భరోసా ఇచ్చి ఈ యొక్క వ్యాధికి 15 లక్షల రూపాయలు ఖర్చు కాగా 9 లక్షల రూపాయలను ప్రభుత్వం ద్వారా ఎల్‌వోసీ మంజూరు చేయించి శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగతా రూపాయలకు నేనున్నానని భరోసా ఇచ్చిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి. సాప సాయిలుకు ఒకానొక కుమారు ఉదయ్ కిరణ్ బైపీసీలో 980 మార్కులు సాధించాడు. పేద కుటుంబానికి చెందిన ఉదయ్ కిరణ్ నీట్ పరీక్షలలో అతి తక్కువ మార్కులతో డాక్టర్ కాలేకపోయానని, డాక్టర్ కావాలని కోరికతో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఆశ్రయించగా హైదరాబాద్‌లోని నారాయణగూడ శ్రీ చైతన్య కాలేజీలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న సమయంలో ఆ యొక్క పేద కుటుంబంలో అతి పెద్ద భయంకరమైన జిబి సింద్రోమ్ వ్యాధి ఉదయ్ కిరణ్‌కు వచ్చింది. పేద కుటుంబానికి చెందిన ముమే అంత ఖరునచ తట్టుకోలేని సమయంలో కుటుంబ సభ్యులందరం చనిపోదామనుకున్న సమయంలో మండల నాయకుల సమాచారంతో మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న సమయంలో మీకు నున్నానని భరోసా ఇచ్చి మా కుమారుడిని కాపాడి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రుణపడి ఉంటానని సాయిలు అన్నారు.

ఆదేశాలు అందిన వెంటనే ఆసుపత్రికి చొరుకొని ఆసుపత్రి యాజమాన్యతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని మాట్లాడించి వైద్య చికిత్స ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పీఏ రాజశేఖర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేకు సమాచారం అందజేశారు. వ్యవసాయమే ప్రధానంగా కుటుంబం జీవనం కొనసాగిస్తున్న సమయంలో ఉదయ్ కిరణ్‌ని రక్షించడం కోసం తల్లిదండ్రులు పడిన బాధలు వర్ణణాతీతం.



రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొన్న అనిల్‌కుమార్

## రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ ఇంచార్జి

**అమీన్‌పూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా శనివారం శివ్వంపేట నుండి వెళ్తున్న ఈ యాత్రలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ పాదయాత్రలో భారీగా ప్రజలు పాల్గొంటున్నారని తమ నాయకుడి వెంట వేలాది మంది కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలో, దేశంలో కులాలు, మతాలు ప్రాంతీయ వాదం పేరుతో ఘర్షణలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రషర్ల ఏర్పాటుతో కాలుష్యం

**-అదనపు కలెక్టర్ వీరారెడ్డి**




సమావేశంలో మాట్లాడుతన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**పటాన్‌చెరువు, నవంబరు 5, ప్రభాతవార్త:** క్రషర్ల ఏర్పాటుతో కాలుష్యం నెలకొంటుందని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని లక్డారంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రషర్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని క్రషర్లకు అనుమతిఇస్తే కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంటుందన్నారు. క్రషర్ల యాజమాన్యాలు కఠిన నిబంధనలు పాటించేలా కాలుష్య నియంత్రణ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిసిబి జిల్లా అధికారి గీత, ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలోనే కారుణ్య నియామకాల పరిష్కారం

**-సభ్యత్వం వేగవంతం చేయాలి**

**-టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**



మాట్లాడుతున్న టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్5 ప్రభాతవార్త:** ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు త్వరలోనే నూతన జిల్లాల ప్రామాణికంగా చేపడతారని టీఎన్జీవోల మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఉమ్మడి జిల్లా కేంద్రం సంగారెడ్డి నుంచి మెదక్, సిద్ధిపేట జిల్లాలకు సంబంధిత ఫైలు పంపించారని, వాటి ఆధారంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి తగిన ఆదేశాల కోసం నివేదిక పంపించారని, త్వరలోనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వివిధ శాఖల కారుణ నియామకాలకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాల ఉత్తర్వులను జారీ చేయనున్నట్లు చెప్పారు. ఉద్యోగులు విధిగా ప్రాథమిక సభ్యత్వం తీసుకోవాలని, దానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని యూనిట్లు, డిపార్ట్‌మెంట్‌ల ఫోరంల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే 317 జీవో అప్పీలు కూడా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 2023 నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణకు పదాధికారులు అందరూ సహకరించాలని కోరారు. కారుణ్య నియామకాలు, 317 జీవో అప్పీళ్లు, సభ్యుత్వ నమోదు, డైరీ ఆవిష్కరణ తదితర అంశాలపై జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్ తీర్మాణం ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదింపజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ఇక్బాల్ పాషా, కె. ఫణిరాజ్, ఎంకేటి హర్షద్, ఎండి. ఫజులుద్దీన్, సంయుక్త కార్యదర్శులు, పోతురాజు శంకర్, టి. రాధా, ఆఫీస్ సెక్రటరీ కోటి రఘునాథరావు, మెదక్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు పంజరి శివాజీ, ఆరెళ్ల రామాగౌడ్, ఏడుపాయల వనదుర్గా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సూర్య శ్రీనివాస్, ప్రశాంత్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శేషాచారి, రాకేష్, రామాయంపేట యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అనుముల ప్రభాకర్, నిఖిల్ శ్రీనివాస్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. యాదగిరిగౌడ్, మొగులయ్య, చేగుంట యూనిట్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, సలావుద్దీన్, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



నోడల్ ఆఫీసర్ సత్యనారాయణను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ నాగేంద్ర

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**చిన్నశంకరంపేట,నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులు పట్టుదలతో చదవాలని జిల్లా నోడల్ ఆఫీసర్ సత్యనారయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ పార్టీలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదవి ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లితండ్రులకు మంచి పేరు తిసుకరవాలని అన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు కళాశాల మంచి వేదిక అని, కేవలం చదువులోనే కాకుండా క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటిలో కూడ ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని రైతుల వద్దే తూకం వేయాలి



డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌గౌడ్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం కార్యవర్గ సభ్యుడు నాగేంద్ర

**చిన్నశంకరంపేట,నవంబర్ 5, ప్రభాతవార్త:** రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యాన్ని తూకం వేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధి గ్రామంలో కళ్లాలు లేక రైతులు రోడ్డుపైనే ధాన్యాన్ని ఆరబోశారని, కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తరలిస్తేనే తూకం చేస్తారని నిర్వాహకులు తెలిపారని అన్నారు. ధాన్యాన్ని తరలించాలంటే రైతులు హామాలీ డబ్బుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ఉన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలి వెళ్లిన కాంగ్రెస్ యూత్ నాయకులు



భారత్ జోడో యాత్రకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ యూత్ నాయకులు

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలోని గడి పెద్దాపూర్ వద్ద జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు, భారత్ జోడో యాత్రకు మండల పరిధిలోని సంగాయిపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు దర్జి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ యూత్ నాయకులు భారీగా వాహనాల్లో నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు.

## మూఢనమ్మకాలపై పోలీసు కళాబృందం అవగాహన

-ఎస్ఐ హరీష్



కనువిప్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ హరీష్

**మర్కుక్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మూఢనమ్మకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగివుండాలని పోలీస్ కళాబృందంతో కనువిప్పు కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ హరీష్ తెలిపారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలకేంద్రం మర్కుక్‌లో శుక్రవారం రాత్రి పోలీస్ కళాబృందం సభ్యులు బాల్‌నర్సు, రాజు, రవీందర్, తిరుమలలు ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాటలు, మాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యేవిధంగా కనువిప్పు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ హరీష్ మాట్లాడుతూ ఎల్ఈడి స్క్రీన్, వీడియో, ఆడియో ద్వారా మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సైబర్ నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలు అడిగితే తెలియపర్చకూడదని, వాట్సాప్‌ల ద్వారా అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెస్సేజ్‌లను ఓపెన్ చేయకూడదని, సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని లేదా టోల్‌ఫ్రీ నెంబర్లు 1930, 100, 112లకు ఫోన్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

హుస్నాబాద్, నవంబర్5, ప్రభాతవార్త

రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం రోజున భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ హుస్నాబాద్ మార్కెట్ యార్డులో రైతులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి బ్యానర్‌పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చాలని, వివిధ కారణాల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా చూసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేటట్లు చూడాలని కోరారు. రైతు సమస్యల పరిష్కారం విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మేలుకొల్పే విధంగా భారీ బహిరంగ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** రాబోవు రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లాలో రాహుల్ గాంధీ నిర్వహించే భారత్ జోడో పాదయాత్రకు మండలం నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. సంగారెడ్డి జిల్లా గడి పెద్దాపూర్ వద్ద జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు, భారత్ జోడో పాదయాత్రకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రంగంపేటకు చేరుకొని రంగంపేట బస్‌స్టాండ్ నుండి భారీ ర్యాలీగా జై కాంగ్రెస్.. జై రాహుల్ గాంధీ అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి మారెల్ల అనిల్, సొసైటీ డైరెక్టర్ పుల్లబోయిన మల్లేశం, సర్పంచి సంతోష ఎల్లేశంలు మాట్లాడుతూ కొల్చారం మండలంలో రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు ప్రజల నుండి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి భారీ స్పందన లభించడం సంతోషకరమని, రాబోవు రోజుల్లో కొల్చారం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగదరం ఖాయమని



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్

ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చందపురం మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆగంగౌడ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, యువజన కాంగ్రెస్ మండల నాయకులు చిలక ప్రభాకర్, నవీన్, తుక్కాపూర్ వార్డు సభ్యులు యాదగిరి, సీనియర్ నాయకులు రాములు, సోషల్ మీడియా ఇంచార్జి ఆయిలి నవీన్, అల్లి చందు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



పశువులకు ఉచిత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న దృశ్యం

## పశువులకు ఉచిత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో శనివారం జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, సర్పంచి ఉమారాణి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో పశువులకు ఉచిత ముద్ద చర్మ (ఎస్ఎస్‌డీ) వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి తీవ్ర వేరే రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నందున మన తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఈ వ్యాధి సోకకుండా ముందస్తుగా వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని పశు పోషకులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య మాట్లాడుతూ ఈ వ్యాధి సూక్ష్మాతి సూక్ష్మ క్రిమి అయిన వైరస్ వలన సోకుతుందని తెలిపారు. ఈ వానయధి గోజాతిలో ఎక్కువగా సోకుతుందని, దోమలు, పిడుదుల, గోమార్లు, ఈగల వలన వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి సోకిని పశువుల్లో ఆకలి మందగించి గంగడోలు, కాళ్ల వాపు రావచ్చని, రెండు మూడు రోజులు జ్వరం వస్తుందన్నారు. శరీరంపై గుండ్రంగా దదుదలు, కురుపులు వస్తాయని, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. కావున పశు పోషకులు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ వ్యాధి నివారణ టీకాలే వేయడం జరుగుతుందన్నారు. పశుపోషకులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహిపాల్, పశుమిత్ర లక్ష్మీ, గ్రామ పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, నవంబర్5 ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు అక్కంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వెన్నంటే ఉంటుందని, రైతులకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే లభిస్తుందన్నారు. అందుకు ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధరలను ప్రకటించడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ చందర్, సర్పంచులు శేఖర్, భాగ్యమ్మ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సీఈవో సిద్ధయ్య, ఎంపీడీవో జగదీశ్వరచారి, తహశీల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడితో పాఠశాలలకు మహర్దశ : ఎంపిపి

**మర్కుక్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ సంతరించుకుందని, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పాఠశాలలకు మన ఊరు మన బడి ద్వారా నిధులు మంజూరవుతున్నాయని ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రంలు అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.25 లక్షలతో మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన విద్యార్థులకు అందుతుందని తెలిపారు. మన ఊరు మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు లక్షలు వెచ్చించి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మల్లేశం, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, కాంట్రాక్టర్ ఉప్పరి యాదగిరి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.




పాములపర్తి పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, జెడ్పిటిసి



వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్

**నర్సాపూర్,నవంబర్ 5 .ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో శనివారం నర్సాపూర్ వెలుగు మండల సమాఖ్య అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈవరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలో వెలుగు మండల సమాఖ్య అధ్వర్యంలో 10 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో మొదటగా నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించామని తెలిపారు. ఈమేరకు రైతులందరు ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ తో పాటు సిసి దేవిసింగన, మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదర్శ గీత, అకౌంటెంట్ కొండి మల్లేషం,ఆపరేటర్ ఎస్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి బోల్తా

పలువురికి తీవ్రగాయాలు

**నర్సాపూర్,నవంబర్ 5 .ప్రభాతవార్త:** కారుఅదుపుతప్పి బ్రిడ్జి పై నుండి కిందబోల్తా పడగా పలువురికి తీవ్రవగాయాఐన సంఘటన సంగారెడ్డి ప్రదాన రోడ్డులో గల నర్సాపూర్ మండలం ఆవంచ సమీపంలో చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు పలువురి కథనం ప్రకారం ..... సంగారెడ్డి పట్టనానికి చెందిన నర్సింలు, బుచ్చమ్మ, నాగమని, సువర్ణ, సంధ్య తో పాటు మరి కొంత మంది కలిసి శివ్వంపేట మండలంలోని చాకరి మెట్ల హనుమానన ఆలయానికి పూజల కోసం వస్తున్నారు. ఈక్రమంలో ఆవంచ స్టేజీ సమీపంలోకి రాగానేకారు అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి కిందకు బోల్తా పడింది. కారు పల్టీలు కొట్టడంతో టైర్లు పైకి అయ్యాయి. అక్కడే పంటపొలాల్లో ఉనన ఆవంచ గ్రామానికి చెందిన రైతులు వెంటనే వచ్చి వారిని కారులతో నుండి బయటకు తీశారు కాగా కారులో ఉన్న వారికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు ఆవంచ రైతుల బయటకు తీసిన అనంతరం 108 కు సమాచారం అందించగా వెంటనే రాగా వారిని నర్సాపూరన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరిలించి చికిత్సలు జరిపించారు. ఈ ప్రమాదం జరిగిన తీరును బట్టి చూసెనంత చాలా మంది మృతి చెందేవారని అనిపిస్తుంది. పంటపొలాల్లో ఉనన రైతులు స్పందించడంతో వీరంతా మృత్యువాత పడకుండా తీవ్ర గాయాలతో బయటపడ్డారు.

## మునుగోడులో తెరాస అభ్యర్థి విజయం ఖాయం

**ములుగు, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ములుగు మండల ఎంపిపి పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ములుగులో విలేకరులతో మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, పేద ప్రజల కోసం అనుక్షణం ఆలోచించే ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, తెరాస ప్రభుత్వాన్ని ఢీకొనే సత్తా ఏ పార్టీకి లేదని ఎన్ని ఎన్నికలు వచ్చినా విజయం కెసిఆర్ ప్రభుత్వానిదేనని, తెరాస పార్టీ ప్రత్యర్థులు మునుగోడులో మునిగేది ఖాయమని ఆమె అన్నారు.

## మెడిసిటీ సేవలు అభినందనీయం

మిరుదొడ్డి, నవంబరు5, ప్రభాతవార్త

మెడ్‌సిటి హైదరాబాద్ వారు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడం అభినందనీయమని వీరారెడ్డిపల్లి సర్పంచ్ పన్యాల వెంకట రెడ్డి అన్నారు. శనివారం రోజున మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో మెడ్‌సిటి ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా హరి ,వైద్య సిబ్బంది ఉప సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలి

-హుస్నాబాద్ సివిల్ జడ్జి శివరంజిని

హుస్నాబాద్, నవంబరు5, ప్రభాతవార్త

తల్లితండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచితే సమాజంలో నేరాలను అరికట్టవచ్చుని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ మండలంలోని న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని హాజరై మాట్లాడుతూ నాలుగున్నర లక్షల లోపు సంవత్సర ఆదాయం ఉన్న వారికి కోర్టు కేసుల పరిష్కార విషయంలో న్యాయ సహాయాన్ని అందించడానికి ప్రతీ మండలంలో న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కక్షిదారులకు ఉచితంగా సేవలు అందిస్తుందని, ఇందులో కూడా సమస్య పరిష్కారం కాకుంటే కోర్టులో ఏ విధంగా కేసు వేయాలో సలహాలు ఇస్తుందన్నారు. 1నుండి 18 సంవత్సరాల లోపు అబ్బాయిలు, అమ్మాయి నేరానికి పాల్పడినా వారిపై ఫోక్సో చట్టం కింద శిక్షించడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌తో పాటు ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, ఎగ్గోజు సదానందం, కిరణ్, శ్రీదేవితో పాటు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## ప్రభుత్వం చివరి ధాన్యపు గింజవరకు కొంటుంది : ఎమ్మెల్యే

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకే ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ మేరకు రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కేంద్రాలను ప్రారంబించారు. ఈమేరకు మండల పరిధిలోని తుజాల్‌పూర్, తిరుమలపూర్, బ్రాహ్మణపల్లి, అచ్చంపేట, నర్సాపూర్, కాగజ్‌మద్దూర్, నత్నాయపల్లి, గూడెంగడ్డ, తుల్జారాంపేట్, పెద్దచింతకుంట, ఇబ్రాహీంబాద్ తదితర గ్రామాల్లో పిఏసిఎస్, ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలు అధికంగా పండాయన్నారు. దీంతో ప్రభుత్వం అందుకు అనుగుణంగా రైతుల అభివృద్ధి కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు పంటలపై మద్దతు ధరలు అబించేందుకు గాను ఈ కొనుగోలు కేంద్రాలకు తాము పండించిన దాన్యాన్ని తరిలించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ౦తులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 2060 మద్దతు ధరలను నిర్ణయించామన్నారు. ఈ మేరకు రైతులు మధ్య దళారీలను వద్ద మోసపొవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెల్లండించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్, జడ్పిటీసీ బాబ్య నాయక్, మండల తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ మార్టిన్ లూధర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, పట్టణ కమిటీ అధ్యక్షులు బిక్షపతి, కౌన్సిలర్ రాంచందర్, సర్పంచ్‌లు గాలి శ్రీరాములు, కవిత, మహ్మద్ ఇసత్‌పాతీమా, సామ్యానాయక్, గుండె శివకుమార్, సురేశ్‌గౌడ్, శివకుమార్, పిఏసిఎస్ డైరక్టర్ కృపాచారి, నాయకులు నడిపి రవి నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## బిజెపి ది బ్లాక్ మెయిల్ రాజకీయాలు

మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి దే విజయం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి , పక్కన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దే విజయమని పేర్కొంటు ఇక్కడ బిజెపి పార్టీది బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసిందని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడులో బిజెపి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తు ఓట్లు పొందాలని చూసిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో అక్కడి ప్రజలు టిఆర్ఎస్ పార్టీ పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారని దీంతో మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి దే విజయమని ఆయన వెల్లడించారు. అంతేగాక దేశంలో కూడ టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించి తెలంగాణాలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రవేశ పెట్టి దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ రానున్న రోజుల్లో ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. బిజెపి పార్టీ పట్ల ప్రజలు విముఖత చూసుతున్నారని త్వరలో బిజెపి కి చరమగీతం పాడతారని అన్నారు. ఏదిఏమైనా మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందన్నా ధీమాను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వ్యక్తం చేశారు.

## గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలి

ఆవంచ సర్పంచ్ కరుణాకర్



ఆవంచలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కరుణాకర్ తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** గ్రామబివృద్ధి కోసం గ్రామస్తులందరు తనకు సహకరించాలని సర్పంచ్ కరుణాకర్ అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్‌డ్రైపేజీ కాలువల నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ కరుణాకర్ భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు కూడ బాగస్వాములు కావాలన్నారు. అంతేగాక గ్రామాన్ని స్వచ్ఛ్‌గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముందు రావాలన్నారు. గ్రామస్తులందరు పూర్తి సహకారం అందిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యపడుతుందని సర్పంచ్ కరుణాకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందలు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే

మిరుదొడ్డి, నవంబరు5, ప్రభాతవార్త

రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి పారదర్శకతతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శనివారం రోజున మండంలోని ధర్మారంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి గజ్జుల సాయిలు, జడ్పిటిసి లక్ష్మి, ఎఎంసి చైర్మెన్ వల్లాల సత్యనారాయణ, సర్పంచ్ గూళ్ల పుష్పభాగులతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని పంటను కోసిన రైతులు తమ పొలాల వద్దనే ఆరబెట్టుకుని సెంటర్‌కు తీసుకురావాలని రైతులకు సూచించారు. తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పూర్తి పారదర్శకంగా కొనుగోలు చేయాలని ఐకెపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్, ఎంపిడివో రాజిరెడ్డి, ఎపిఎం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు దుర్గారెడ్డి, మైసయ్య పాల్గొన్నారు.

# అరెస్టులతో ప్రజాస్వామ్యం పరిడవిల్లదు



అరెస్టయిన మహాలక్ష్మీరామన్‌గౌడ్ తదితరులు



బిజెపి నేతలను అరెస్టు చేసిన పోలీసులు



నినాదాలు చేస్తున్న బీజేపీ నేతలు



బీజేపీ నేతల అరెస్టు దృశ్యం



మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ హౌస్ అరెస్ట్ దృశ్యం

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త :** జాబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సిఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ కమిషనరేట్‌ను ముట్టడించడానికి వెళుతున్న బిజెపి కార్యకర్తలు, నాయకులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బిజెపి నగర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు వెళుతుండగా మార్గమధ్యంలో బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్‌ముదిరాజ్, పి.ప్రసాద్, మహేష్, కేశబోయిన శ్రీధర్, కవిత, జైస్వాల్, శారద, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ :** పోలీసుల దాడులకు నిరసనగా పోలీస్ కమిషనరేట్ ముట్టడికి బయలు దేరిన బిజెపి నాయకులను పోలీసులు వారి, వారి నివాసాల వద్ద బలవంతంగా అరెస్టు చేసి అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిజెపి నాయకులు బి.వెంకట్‌రెడ్డి, దాసోజు నాగభూషణంచారి, కత్తుల సుదర్శన్, మైలారం రాజు, తిరుపతిగుప్తా, రామ్‌రెడ్డి, నరేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

**తార్నాక :** టీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు వారిపై ఎలాంటి కేసులు పెట్టకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్ ఆరోపించారు. కమాండ్ కంట్రోల్ ముట్టడికి బీజేపీ పిలుపు నిచ్చిన నేపథ్యంలో ముందస్తుగా ఓ.యూ పోలీసులు బీజేపీ నేతలను అదుపులోకి తీసుకొని పిఎస్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, ఆకుల శ్రీనివాస్, వేణుయాదవ్, కృష్ణగౌడ్, గోవర్ధన్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేతలను శనివారం తెల్లవారుజామునే అదుపులోకి తీసుకున్నారు. వారిని చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి వారిని బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యాక్రమంలో రవిప్రసాద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, ప్రభుగుప్త, సుక్క గణేష్‌ముదిరాజ్, అంబాల రాజేశ్వర్‌రావు, హనుమంతులు పాల్గొన్నారు.

**చార్మినార్ :** టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని మాజీ బిజెపి అధికార ప్రతినిధి, సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన తెలియ జేయటానికి ప్రయత్నించిన చార్మినార్ నియోజకవర్గానికి చెందిన మీర్ ఫిరాసత్ అలీ బాక్రీని డబీర్‌పుర పోలీసులు నూర్‌ఖాన్ బజార్‌లో హౌస్ అరెస్ట్ చేశారు.

## యువకులు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రభుత్వంపై ఆధారపడకుండా యువకులు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హావీస్ డ్రైవ్ ఇన్‌ను శుక్రవారం రాత్రి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షులు అనిల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్, తెరాస నాయకులు దొడ్ల రామకృష్ణాగౌడ్, కాశినాథ్‌యాదవ్, చిన్నోళ్ళ శ్రీనివాస్, చంద్రమౌళిసాగర్, వాసుదేవరావు, పోశెట్టిగౌడ్, రవికిరణ్, రాములుగౌడ్, కైసర్, జీవన్‌రెడ్డి, వెంకటేష్, హరీష్, మారుతి, కూర్మయ్య హోటల్ నిర్వాహకులు దామోదర్‌రెడ్డి చిట్టిముడి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**యూసుఫ్‌గూడ, నవంబర్ 5, ప్రభాతవార్త :** బస్తీలలో నివసించే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను మజీద్ కమిటీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని బోరబండ ఎన్ఆర్ ఆర్‌పురం కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుల ఎమ్ఏ సత్తార్ అన్నారు. ఇందుకుగాను శనివారం బోరబండ సైట్1లో మజీద్ ఈ అక్బరీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో ఆస్టిన్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలియజ్ అహ్మద్, ఎమ్‌డీ జహంగీర్, ఎమ్‌డి గులామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్ఏ సత్తార్

## 19, 20తేదీల్లో 'భారత్ బచావో' మేధోమధన సదస్సు

**హైదరాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణ తదితర అంశాలపై ఈనెల 19, 20 తేదీల్లో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత్ బచావో మేధోమధన సదస్సును నిర్వహిస్తున్నట్లు భారత్ బచావ్ సభ్యులు డాక్టర్ గోపినాథ్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర్‌రావు, విశ్రాంత ఉపాధ్యాయులు సోమన్న, కవి రచయిత స్కైబాబుతో కలిసి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలు పరచడంతో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర వైఖరి చూసి పలు రాష్ట్రాల ప్రభుత్వాలు వణికిపోతున్నాయని, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్‌లో ఏంజరిగిందో చూశామని, తెలంగాణ, ఢిల్లీ తమిళనాడులో ప్రభుత్వాలను కూల్చివేసే కుట్రలు చేస్తుందన్నారు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమని రాజ్యాంగాన్ని దేశాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డా.గోపినాథ్, పిఎల్ విశ్వేశ్వర్‌రావు,సోమన్న తదితరులు

## భగవంతున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి

**కంటోన్మెంట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** భగవంతున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. గురునానక్ జయంతిని పురస్కరించు కొని సికింద్రాబాద్ గురుద్వారా సాహెబ్ ఆలయం వద్ద నిర్వహించిన ర్యాలీలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గురునానక్ దేవ్ జీ మహారాజ్ కండుజా పరివార్ వేడుకల్లో పాల్గొన్న ఏసిపీలు ఎసుధీర్, రమేశ్, గోపాలపురం ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌లను గురు ద్వారా సాహెబ్ అధ్యక్షులు కుల్‌దిప్ సింగ్ బగ్గా, కార్యదర్శి బల్దేవ్ సింగ్ బగ్గలు అతిథులను సత్కరించారు.



## ప్రజా రక్షణకే తొలి ప్రాధాన్యత : డీజీపీ మహేందర్‌రెడ్డి

**బేగంపేట, నవంబరు 5, ప్రభాతవార్త :** ప్రజల రక్షణ, భద్రతకే తొలి ప్రాధాన్యతని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్పీరోడ్డులోని అశోకా మై హోం ఛాంబర్స్‌లో టీఎంఐ గ్రూపు కార్పోరేట్ కార్యాలయాన్ని డీజీపీ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఆవిర్భావం తరువాత చిన్న రాష్ట్రంలో శాంతి బధ్రతలు, మతకలహాలు, నక్సలిజం, టెర్రరిజం పెరిగిపోతాయని ఎన్నో అపోహలు వచ్చాయన్నారు. మరికొందరు ఇదే విషయాలపై భయభ్రాంతులకు గురిచేసారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో టీఎంఐ గ్రూప్ చైర్మన్ మురళీధరన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రశిడెంట్ ప్రదీప్‌కుమార్, ఎఫ్‌టీసీఐ మాజీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, సామాజిక కార్యకర్త సునితా కృష్ణన్, ఓసియన్ స్పార్కిల్స్ సీఎండీ జైరాజ్, టీఎంఐ గ్రూప్ సీఈఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





పోస్టర్ ఆవిష్కరిస్తున్న అశోక్‌ఆనంద్, కృష్ణారెడ్డి, జి.ఎస్‌గోపాల్‌రెడ్డి తదితరులు

### 70ఏళ్ల వయస్సులో ప్రపంచరికార్డుకోసం..

## ఈనెల 13న డాక్టర్ ఎద్దుల కృష్ణారెడ్డి కరాటే ప్రదర్శన

**హైదరాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త :** సాధించాలనే పట్టుదల ఉంటే దానికి వయస్సు అడ్డు కాదని నిరూపిస్తున్నారు డాక్టర్ ఎద్దుల కృష్ణారెడ్డి. 70ఏళ్ల వయస్సులో కరాటే నేర్చుకుని వరల్‌డ రికార్డు కోసం ఈనెల 13న ప్రదర్శన ఇస్తున్నారు.సైదాబాద్ వివేక్‌హస్పిటల్ నుంచి వివేకానంద విగ్రహం ట్యాంక్‌బండ్ వరకు ప్రదర్శన ఇచ్చి ప్రపంచ రికార్డుకోసం శ్రమిస్తున్నట్లు జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శనివారం 13న నిర్వహింబబోయే ప్రధర్శన పోస్టర్‌ను హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్.అశోక్ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా 9కిలోమీటర్లను 90నిమిషాల వ్యవధిలో పూర్తి చేసి ప్రపంచ రికార్డుల్లో పేరు నమోదు చేసుకోవడానికి కృష్ణారెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పి.సుధాకర్ లైన్స్‌క్లబ్, గవర్నర్, ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ చైర్మన్ కోట్ల నిరంజన్‌రెడ్డి, జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్ గోపాల్‌రెడ్డి , అకాడమీ మాస్టర్లు కరీం, సుభాష్, సర్వర్, అమృతారెడ్డి, జానకి పైనీ,మోగినిలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం - డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, నవంవర్ 5, ప్రభాతవార్త :** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక ప్రాంతానికి చెందిన జంపయ్య అనారోగ్యం తో బాధపడుతుండడంతో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను సంప్రదించారు. వారితో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించగా మంజూరైన రూ. 2లక్షలకు (ఎల్‌ఓసీ) సంబంధించిన పత్రాలను శనివారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద కూడా కార్పొరేట్ వైద్యం పొందాలనే లక్ష్యం తో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యాక్రమంలో సుంకు రాంచందర్ పాల్గొన్నారు.



ఎల్ఓసి పత్రాలను అందజేస్తున పద్మారావు గౌడ్

## కళలకు, కళాకారులకు ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం

### - పొట్టిశ్రీరాములు తెలుగుయూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భట్టు రమేశ్

**చిక్కడపల్లి, నవంబరు 5, ప్రభాతవార్త :** కళలకు, కళాకారులకు ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పొట్టిశ్రీరాములు తెలుగుయూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భట్టు రమేశ్ అన్నారు. ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ అకాడమి 16వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ప్రొఫెసర్ రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి తరుణ్‌రెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రెడ్డి శ్యామల, పర్ ఫార్మింగ్ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు, పరీక్షల నియంత్ర ణాధికారి ప్రొఫెసర్ సి.మురళీకృష్ణ, ప్రభాకరాచారి, పాత్రికేయుడు సలీమ్, వికె.దుర్గ, బ్రహ్మానందం, బక్షునాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాకేశ్, వెంకటాచారి, వికె.దుర్గ, ప్రభాకరాచారి ఆధ్వర్యంలో గానకచేరి అద్భుతంగా సాగింది. ఈ సంస్థ ద్వారా ఎంతో మంది నటీనటులకు భవిష్యత్తు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. సి.అంజయ్య, పాండునాయక్, హెచ్‌కె.రమేశ్, భావన, మంజుల త తదితరులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు దైవాదీనం సంస్థ సేవలను వివరించగా భవానీ, అశోక్ సంగీతాన్ని అందించారు. డాక్టర్ హెచ్‌కె.వందన వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.





కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భట్టు రమేశ్, ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్

## సమస్యలు పరిష్కారానికి కృషి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**ధర్నాచౌక్, నవంబర్ 5, ప్రభాతవార్త :** కవాడిగూడ డివిజన్, దోమలగూడలో నెలకొన్న డ్రైనేజి, మంచినీటి సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతున్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. శనివారం స్థానిక కార్పోరేటర్ రచనశ్రీతో కలసి ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దోమలగూడలోని అడ్వకేట్ కాలనీలో 13 లక్షలతో డ్రైనేజి పైప్‌లైన్ పనులను, అరవింద్ కాలనీ, శివప్యాలెస్ వద్ద లక్షా ముప్పై వేల నిధులతో మంచినీటి పైప్ లైన్ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొంత కాలంగా కాలనీ ప్రజలు డ్రైనేజి, మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టామని తెలిపారు. నెలరోజులలోగా అన్ని పనులు పూర్తి అవుతాయని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, బీజేపీ నేతలు వెంకటేష్, మహేందర్‌బాబు, పి.ఎన్.చారి, టీఆర్ఎస్ నాయకులు రవీందర్, రాజశేఖర్‌గౌడ్, శ్రీహరి, రాజేష్, సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న జంపనప్రతాప్ తదితరులు

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : జంపనప్రతాప్

**కంటోన్మెంట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శనివారం న్యూ బోయిన్‌పల్లి టీటిడి కళాశాలలో నిర్వహించిన సత్యనారాయణ వ్రతం వేడుకలకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్, టీచర్లు రామనాథం, కిషన్, సుబ్రమణ్యం, నాయకులు పెరుక మహేందర్, పవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల కాలినడక యాత్ర



స్వాగతం పలుకుతున్న శ్రీనివాస్‌గౌడ్

**బేగంబజార్, నవంబర్ 5, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ గణేష్ దేవాలయం నుంచి కాలి నడకన శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిదికి వెళ్తున్న అయ్యప్పస్వాములకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వాగతంపలికారు. ఈ సందర్భంగా జాంబాగ్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వామిదయానంద్ నగర్ పోచమ్మ దేవాలయంలో అయ్యప్పస్వా మి పూజలలో మాజీశాసన సభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్ పాల్గొన్ని పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు.



వనభోజన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయన్న

## కార్తీక వన భోజన వేడుకలు

**కంటోన్మెంట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలోని టీటిడి శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని పాఠశాల, కళాశాలలో శనివారం నిర్వహించిన కార్తీక వన బోజన వేడుకలకు కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న ముఖ్య అతిథిగా హాజరై రుద్రాభిషేకం, రుద్ర హోమం, తులసీదాత్రి కళ్యాణం, సత్యనారాయణ వ్రతం వంటి ప్రత్యేక పూజల్లో సాయన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయన్నను కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్, రామనాథంలు ఘనంగా సత్కరించారు.

## రోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**చార్మినార్, నవంబరు 5, ప్రభాతవార్త :** ఘాన్సీ బజార్ డివిజన్ అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తున్నానని మాజీ కార్పొరేటర్ మహ్మద్ గౌస్ అన్నారు.ఉర్దూగల్లీలో చేపట్టిన రహదారుల పనులను ఆయన శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎటువంటి ఆలస్యం చేయకుండ త్వరగా రహదారి పనులు పూర్తి చేయాలని కోరారు.ఎంఐఎం నాయకులు,స్థానిక వ్యాపారులు సునీల్ అగర్వాల్, కపూర్ చంద్ గుప్తా, కాంట్రాక్టర్ మహ్మద్ షకీల్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 5, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తోపాటు ప్రతి ఒకరు తమ నివాసాల ముందు మొక్కలను నాటుకోవాలని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ అన్నారు.శనివారం హిందీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మొక్కలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె.రామకృష్ణ, అనిల్‌యాదవ్, రఘుకాంబ్లె, రేణుక, విద్యాషిండే, నాగమణి, శ్వేత, చంద్ర, కల్పన, విజయ్‌రాజ్, సందీప్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.



## లంగర్‌హౌస్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### - ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

**మెహిదీపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త :** లంగర్‌హౌస్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది నిధులను మంజూరు చేయడం జరిగిందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వినాయక నగర్‌లో దశాబ్దాల కాలంనాటి తాగునీటి పైప్‌లైన్‌ను మార్చేందుకు నూతనంగా రూ.19 లక్షల నిధులను మంజూరు చేయడంతో స్థానిక మజ్లిస్ నాయకురాలు మత్స్య రేణుక ఆధ్వర్యంలో కాలనీ వాసుల శనివారం ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. డివిజన్‌లోని బస్తీలు, కాలనీలలో దశాబ్దాల కాలం నాటి డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్, విద్యుత్ వంటి వాటిని తొలగించి నూతన వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం మత్స్య రేణుక మాట్లాడుతూ..వినాయక నగర్‌లో తాగునీరు కలుషిత జలాల సమస్య నిత్యకృత్యంగా మారడంతో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి నిధులను మంజూరు చేయడం సంతోషకరమన్నారు. సన్మానించిన వారిలో వినాయకనగర్ వాసులు సురేష్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, రాఘవేంద్ర, అభిషేక్, రమణారెడ్డి, రమేష్, వెంకట రమణలు ఉన్నారు.



## పేదలకు వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**కంటోన్మెంట్, నవంబర్ 5, ప్రభాతవార్త :** పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్త తెలిపారు. లయన్ స్క్లబ్ మీర్‌పేట్ సహకారంతో శనివారం కంటోన్మెంట్ 5వ వార్డు కాకగూడలో నిర్వహించిన ఉచిత్ర నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తేలుకుంట మాట్లాడుతూ కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి పొర,ఇతర అపరేషన్లకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి కుమార్, లయన్ స్క్లబ్ మీర్‌పేట్ అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి శ్రీనివాస్, ప్రతినిధులు మధు, నవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధితో కార్పొరేట్ వైద్యం - వెంకటేష్ యాదవ్

**నార్సింగి, నవంబర్ 5 ప్రభాతవార్త :** సీఎం సహాయ నిధితో నిరుపేదలు కార్పోరేట్ వైద్యంను పొందుతున్నారని నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్‌కు చెందిన మహేష్‌కు రూ.లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వెంకటేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో పెద్ద జబ్బులు వస్తే నిరుపేదలు దేవుడిపై భారం వేసి బాధపడుతూ ఉండే వారని, స్వరాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ అర్హులందరికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు హరిశంకర్, మల్లేష్ యాదవ్, గణేష్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న్ వెంకటేష్ యాదవ్

## పాతబస్తీ ఉర్దూగల్లీలో విద్యుత్‌కు అంత రాయం

**చార్మినార్, నవంబరు 5, ప్రభాతవార్త :** పాతబస్తీ ఉర్దూగల్లీలో రహదారి నిర్మాణం కోసం రోడ్డు తవ్విన సమయంలో విద్యుత్ కేబుల్ తెగి పోవటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. జిహెచ్ఎంసి అధికారులు శుక్రవారం అర్ధ రాత్రి ఉర్దూగల్లీలో రోడ్డును జెబిఎస్‌తో తవ్వించారు. రహదారి తవ్వుతున్న సమయంలో విద్యుత్ కేబుల్స్ తెగిపోయాయి. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. శనివారం మధ్యాహ్నం రెండు గంటల సయయంలో విద్యుత్ సరఫరా అయింది. దాదాపు 14 గంటలు పాటు విద్యుత్ సరఫరా లేకపోవటంతో ఉర్దూగల్లీకి చెందిన వ్యాపారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియ్యారు.

## ఎంఎన్‌జె ఆస్పత్రిలో అన్నదానం

**గన్‌ఫౌండ్రి, నవంబర్ 5, ప్రభాతవార్త :** టిఎన్‌జిఓ యూనియన్, అసద్‌అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి రోగులకు సహాయకులకు డాక్టర్.సేవరత్నా, టిఎన్‌జిఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు నరేష్‌కుమార్, నాలుగవ తరగతి అసోసియేట్ అధ్యక్షులు ఎం.ఎ ముజీబ్, క్యాన్సర్ ఆసుపత్రి యూనిట్ సభ్యులు శివకుమార్, సలహాదారులు ఉస్మాన్ అలీ, ఉస్మానీ, పి.ఆర్.ఓ వహిద్ తదితరులు పాల్గొన్నారు.



### సుందరం సుమధురం కమనీయం 'శశిరేఖా పరిణయము' కూచిపూడి నృత్యరూపకం



**రవీంద్రభారతి, నవంబరు 5, ప్రభాతవార్త :** ప్రముఖ సంస్థ నాదప్రభ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరం లో 'శశిరేఖా పరిణయం' కూచిపూడి నృత్య రూపకం అత్యంత సుందరం, సుమధురం, కమనీయంగా ప్రదర్శింపబడింది. ముఖ్య కథాంశంలోకి వెళితే దశమి లగ్నంలో ఆహ్వానం అందుకున్న కౌరవులు ద్వారకకు చేరివ వివాహం జరుపు సమయంలో మాయా శశిరేఖ అయిన ఘటోత్కచుడు తన మాయాజాలంతో లక్షణ కుమారుడుని పలు అవస్థలకు గురిచేసి మూర్ఛనొందింప, బలభద్రుడు ఆగ్రహించి దుర్యోధనుని మందలించగా అతడు అసలు విషయం తెలియక తడబడుతుండగా ఘటోత్కచుడు నిజరూపము ధరించి దుష్ట చతుష్టయములు, వారి పరివారములను చిత్రహింసలు పెట్టి, హెచ్చరించి పారద్రోలి, బలరాముడుకి అసలు సంగతి తెలిపి ఈ ముహూర్తమునకే శశిరేఖా అభిమన్యులకు సలక్షణముగా పెద్దల అంగీకారము, శుభాశీస్సులతో 'శశిరేఖా పరిణయము' వైభవంగా జరుగుతుంది.

## వీధి కుక్కల దాడులు అరికట్టాలని సమావేశం

**యూసుఫ్‌గూడ, నవంబర్ 5, ప్రభాతవార్త :** వీధి కుక్కల దాడి వల్ల ఇటీవల అనేక మంది గాయాలపాలైన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని శనివారం మధురానగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీకి సంబంధంలేని వారు అక్కడకు వచ్చి ప్రధాన రహదారి పక్కన, పార్కులు, స్కూల్ జోన్లలో కుక్కలకు భోజనం పెట్టవద్దని సూచించారు. జంతు ప్రేమికులు మీప్రాంతాల్లోనే షెడ్డులను ఏర్పాటు చేసుకుని పెంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వెటర్నరీశాఖ మరో అధికారి డాక్టర్ అబ్దుల్లా, కాలనీ అసోసి యేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, కల్యాణ చక్రవర్తి, అసోసియేషన్ ప్రస్తుత, మాజీ నాయ కులు సుగుణ, శ్రీ లక్ష్మిరెడ్డి, విజయవాణి, జీఎస్ఆర్‌కే ప్రసాద్, రామారావు, అజయ్‌కుమార్, ఎస్ఆర్‌నగర్ ఎస్సై సందీప్‌నాయుడు పాల్గొన్నారు.




కాలనీవాసులతో మాట్లాడుతున్న చైర్మన్ పాండురంగారెడ్డి

## కొత్త కాలనీలో సమస్య పరిష్కారానికి కృషి

**మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఎఆర్ బృందావన్ కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వాళ్ళు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో వరద నీరు మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు కాలనీవాసులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. వరద నీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘనంగా సన్మానం

**జిన్నారం, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలానికి బదిలీపై వచ్చిన తహసీల్దార్‌ను కార్యాలయ అధికారులు,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. తహసీల్దార్ కార్యాలయానికి కౌన్సిలర్ చంద్రారెడ్డి చేరుకుని తహసీల్దార్‌కు శాలువాతో ఘనంగా సత్కరించారు. కొత్తగా వచ్చిన తహసీల్దార్ బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవడంతో మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా రాణి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పోలింగ్ బూత్ లెవల్ అధికారులతో ఓటరు జాబితా ఆదార్ సీడింగ్ పై సమీక్షించారు.

## జోడో యాత్రకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో కొనసాగే భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు శనివారం ఉదయం తరలివెళ్లారు. టిపిసిసి సభ్యులు వై నరోత్తం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలిపోయారు. అందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గంలో రాహుల్ గాంధీ ప్రసంగించనున్న విషయం తెలసిందే. యాత్రకు వెళ్లిన వారిలో కాంగ్రెస్ నాయకులు నాగిశెట్టి, యూసుఫ్, మోహన్‌రెడ్డి, మైనుద్దీన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## గృహకార్మిక హక్కులపై అవగాహన కార్యక్రమం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 5, ప్రభాతవార్త:** మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెద్వాన్ కార్యాలయంలో మానఫోర్ట్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లలో పనిచేస్తున్న గృహ కార్మిక సంఘాల అధ్యక్షకార్యదర్శులకు నాయకత్వ లక్షణాలు గృహ కార్మిక హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జిల్లా రిసోర్స్‌పర్సన్‌గా జిల్లా పరిషత్ శిక్షణా మేనేజర్ బాగయ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఓపిక, సహనం ఉండి తమ తోటి వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి స్పందించే గుణం కలిగి ఉండాలని, గ్రూపుల్లో ఉన్న ఇతర సభ్యుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అనంతరం మెద్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గృహ కార్మికులంతా మీ హక్కులను కాపాడుకునేందుకు మీరందరూ మీ తోటి వారితో కలసి కట్టుగా పనిచేయాలని చెప్పారు. గృహ కార్మికులకు సంబంధించి అన్ని సమస్యలను తెలుసుకుని పరిష్కరించుకునే విధంగా అందరూ తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 మంది గృహ కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. మెద్వాన్ కో-ఆర్డినేటర్ పి స్వప్న, మెద్వాన్ సిబ్బంది, మానఫోర్ట్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-పలు గ్రామాల్లో ఎమ్మెల్యేకు నిరసన సెగ**

**దుబ్బాక, నవంబర్ 5, ప్రభాత వార్త:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మడానికి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో భాగంగా దుబ్బాక మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్షారాములు, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ తీగల మంజులబాలకిషన్, పెద్దగుండావెల్లి గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, హస్సన్ మీరపూర్ గ్రామ సర్పంచ్ ఎంటెం లక్ష్మి, నర్లేన్‌గడ్డ ఉప సర్ప ంచ్ రెడ్డబోయిన మాదవిస్వామి, బల్వాంతపూర్ గ్రామ సర్పంచ్ సౌడు బాల్‌లక్ష్మికిష్టయ్య, రాజక్కపేట పెరుగు పద్మపర్వాతాలు, హబ్సీపూర్ గ్రామ సర్పంచ్ ఆస్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డిలతో కలసి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాడానికి వచ్చిన ఎమ్మెల్యే రఘునందన్ రావుకి పెద్దగుండావెల్లి, నార్లెన్‌గడ్డ, బల్వాంతపూర్ గ్రామాల్లో నిరసన సెగ తగిలింది. ఇదిలా ఉండగా గ్రామ సర్పంచ్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు లేకుండానే పద్మశాలిగడ్డలో రైతులే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు చిర్ర లావణ్యయాదగిరి, ఆస్క రవి, కోమటిరెడ్డి మాదవి, రవి, అధికారులు ఎంపిడిఓ భాస్కర శర్మ, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్, ఎపిఎం డాకయ్య, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానల శ్రీనివాస్, బిజెపి పార్లమెంట్ కో ఆప్షన్ సభ్యులు చింత సంతోష్, నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, సుంకు ప్రవీణ్ కుమార్, మచ్చ శ్రీనివాస్, మట్ట మల్లారెడ్డి, ఐకెపి సిబ్బంది, పిఎసిఎస్, బిజెపి నాయకులు, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నలవల్లీ ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి**

**గుమ్మడిదల, నవంబర్ 5, ప్రభాతవార్త:** నల్లవల్లి గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్త జింక వినోద్ అనారోగ్యంతో చనిపోవడం వల్ల వినోద్ తండ్రి జింక ఎల్లయ్యను వారి కుటుంబాన్ని పరామర్శించి ఇంటి ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలను అందిచండం జరిగింది. ఎల్లవేళలు మీ కుటుంబానికి తప్పకుండా అండగా ఉంటానని సర్పంచ్ దోమడుగు శంకర్ ముందు హామీ ఇవ్వడం జరిగింది. వినోద్ తండ్రి ఎల్లయ్య బాధపకుండా గుండె ధైర్యంతో ఉండాలని ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లవల్లి సర్పంచ్ దోమడుగు శంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలయ్య, నల్లవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దంగాల మహేష్ పాల్గొన్నారు.

### బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ పర్యటన

ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ పర్యటన 16వ ఎడిషన్ కూచర్‌ను అధి గమించింది. ప్రముఖ డిజైనర్స్ ఆషిష్‌సోనీ క్యురేటర్ ఇన్‌చీఫ్‌గా ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో నిరంతరం భాగస్వా మంతో ఫ్యాషన్ టూర్ కోల్‌కత్తా, హైదరాబాద్, ముంబాయి, గురుగ్రామ్ వంటి నాలుగు మెట్రో నగరాల్లో ప్రయాణించడానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ అధికారి కార్తీక్ మొహీంద్ర మాట్లాడుతూ 15 దిగ్గజ ఎడిషన్స్ తరువాత ఈ ఏడాది బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ టూర్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

# మన ఊరు-మన బడితో విప్లవాత్మక మార్పులు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త:** మన ఊరు-మన బడి పథకం ద్వారా ప్రభుత్వ విద్యారంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు, తెల్లాపూర్, బీహెచ్ఈఎల్, రామచంద్రాపురం డివిజన్‌ల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో 4 కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతుల గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులకు శనివారం ఆయన శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మన ఊరు-మన బడి పథకం ద్వారా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని 55 ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో పాఠశాలల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అత్యున్నస్థాయి ప్రమాణాలతో కూడిన ఫర్నిచర్, అనదపు తరగతి గదులు నిర్మాణం, ప్రహరీ గోడలు, వంటశాలలు, పెయింటింగ్ తదితర పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధుఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్, ఎంఈఓ జెమినీ కుమారి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ సురేష్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వెలిమెలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...**

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. వ్యవసా య రంగాన్ని బలోపేత చేసి, రైతు ఆర్థిక అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కమార్, మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం

## కాలనీల అభివృద్ధే లక్ష్యంగా నిధుల మంజూరు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, నవంబరు 5, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు నియోజకవర్గంలోని మూడు డివిజన్ పరిధిలో ఆయా కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరువు డివిజన్ పరిధిలోని శాంతి నగర్‌లో 80లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరువు డివిజన్ పరిధిలోని మౌలిక సదుపాయాల కొరకు 5 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ది పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, బసవేశ్వర్, శ్రీధర్ చారి, వెంకటేశ్, షకీల్, కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వార డబుల్ ఇండ్ల కేటాయింపు


డబుల్ ఇండ్ల కోసం లాటరీ ద్వార లబ్దిదారులను ఎంపిక చేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రహమత్ నగర్ కాలనీలో నిర్మించిన 312 డబుల్ బెడ్ రూంలను కేటాయించేందుకు శనివారం అధికారులు లాటరీ పద్దతిలో ఎంపిక చేశారు. రంజోల్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసినకార్యక్మంలో జహీరాబాద్ ఆర్డీఓ రమేష్‌బాబు, తహసీల్దార్ జె స్వామి, ఉప తహసీల్దార్ కిరణ్‌కుమార్‌లు లబ్దిదారులు, పాత్రికేయుల సమక్షంలో లాటరీ ద్వార లబ్దిదారులను ఎంపిక చేశారు. మున్సిపల్ పరిధిలోని 37 వార్డుల నుంచి 8 వేలకు పైగా ధరఖాస్తులు రాగా 2375 మందిని అర్హులుగా రూపొందించి వారిలో నుంచి లాటరీ ద్వార ఎంపిక చేశారు. ప్రతి వార్డు నుంచి వచ్చిన ధరఖాస్తుల ఆదారంగా లబ్దిదారులను ఎంపిక చేశారు. హోతి(కె) గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న 7వందలకు పైగా ఇండ్లను త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు పంపిణి చేస్తామని అధికారులు వివరించారు. లాటరీ ద్వార లబ్దిదారుల ఎంపిక సందర్బంగా ఎలాంటి అల్లర్లు జరుగకుండా పట్టణ ఎస్ఐ కె శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును నిర్వహించారు. ఆర్ఐ రామచందర్ పాల్గొన్నారు.

## నందిగామలో వరి పంటకోత ప్రయోగం

**నిజాంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన ఆకుల వెంకట్ అనే రైతు సాగు చేసిన వరి పంట పొలంలో డివిజన్ ఉప గణాంక అధికారి వెంకటేశం వరి పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రైతు పొలంలో 5 మీటర్ల పొడవు, వెడల్పులలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించామని తెలిపారు. పంటకోత ప్రయోగంలో 9 కిలోల 480 గ్రాముల దిగుబడి వచ్చిందని, గ్రామంలోని మరోక రైతు తిరుమలయ్య పొలంలో 5 మీటర్ల పొడవు, వెడల్పులలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 17 కిలోల 132 గ్రాముల దిగుబడి వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అర్థ గణాంక శాఖ కార్యాలయం నుండి అశోక్‌రెడ్డి భారతి, జ్యోతి పర్యవేక్షించారు. తహశీల్దార్ గంగాప్రసాద్, స్టాటిస్టికల్ ఆఫీసర్ సుధా, డిప్యూటి స్టాటిస్టికల్ ఆఫీసర్స్ వెంకటేశం, పద్మజ, మండల ప్రణాళిక మరియు గణాంక అధికారి సందీప్, మల్లేశం మరియు గ్రామ వీఆర్ఏలు పాల్గొన్నారు.

## జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు,అన్నదానం

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోకార్తీక మాసం రెండవ శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వద్ద సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వద్ద సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కి మద్దతుగా విరాళాల వెల్లువ

**-మంత్రి హరీష్ రావుకి స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్న వివిధ వర్గాలు**

**సిద్దిపేట, ప్రభాత వార్త ప్రతినిధి:** బిఆర్ఎస్‌కి మద్దతుగా స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ఇప్పటికే సిద్దిపేట నియోజకవర్గం రూ.10 లక్షపైన విరాళాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో సిద్దిపేటకు విచ్చేసిన మంత్రి హరీష్ రావుకి సిద్దిపేట మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ పాలక మండలి సభ్యులు, కమిషన్ ఎంజెంట్లు, ఔట్ సోర్సింగ్ స్టాఫ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఔట్ సోర్సింగ్ స్టాఫ్, హమాలి, ఫిష్ వివిధ భాగాలు మొత్తం రూ.99 వేలు స్వచ్ఛందగా విరాళాలు అందజేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశ రాజకీయాల్లో ప్రజాస్వామ్య విధానంలో మార్పు తేవాలంటే నాడు తెలంగాణ స్వరాష్ట్రం సాధించడంలో ఎంతో పటిమతో కృషి చేసి నేడు ప్రగతిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది మన తెలంగాణ. తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా అవుతే అభివృద్ధి ఫలాలు అందుతున్నాయో అదే తరహాలో దేశ ప్రజలకు సక్రమంగా అభివృద్ధి ఫలాలు అందాలంటే కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి ఎంతో అవసరమని స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడం పట్ల మంత్రి హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి పట్టణ నూతన సిఐ కి అభినందనలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణ నూతన సిఐ శనివారం బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ ఉపాధ్యక్షులు అఖిల్ మాట్లాడుతూ తమయూత్ చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. సభ్యులు గణేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.


గడిపెద్దపూర్ సభలో కళాకారులను డప్పుకొట్టి అభినందిస్తున్న రాహుల్ గాంధీ

## కళాకారులను ప్రోత్సహించిన రాహుల్ గాంధీ

**అల్లాదుర్గం, నవంబర్ 5, ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రలో భాగంగా మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడ్డిపెద్దపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగం సభలో కళాకారులను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభినందించారు. రాహుల్ గాంధీ డప్పువాయిద్యం తన చేతిలో తీసుకొని వాయించడంతో కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు. డప్పువాయిస్తున్న రాహుల్ గాంధీని సభకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాహుల్ గాంధీ జిందాబాద్, కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాధానాలతో రాహుల్ గాంధీని పొగడ్తలతో ముంచెత్తారు. ప్రజలు జేజేలు కొడుతుంటూ రాహుల్ గాంధీ వారికి అభివాదం చేస్తూ చేతులు జోడించి వారికి అభివాదం చేశారు. ఈ భారి భహిరంగసభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

**రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదె చంద్రం**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చంద్రం, జితేందర్‌గౌడ్

**రామాయంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి, చేతికొచ్చిన పంటను దళారులకు అప్పగించి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం అన్నారు. శనివారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఎంపిటిసి భాగ్యమ్మ, సొసైటీ డైరెక్టర్ దేవుని నర్సింలు, కౌన్సిలర్ సుందర్‌సింగ్, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు (గజ్జెల్), సెక్రటరి దుర్గారెడ్డి, శ్రీనివాస్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## భారత్‌జోడో యాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 5, ప్రభాతవార్త:** ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మెదక్‌జిల్లాలోకి ప్రవేశించిన సందర్బంగా రామాయంపేట మండలం నుండి శనివారం నాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరళివెళ్లారు. జిల్లాలోని గడిపెద్దాపూర్ వద్ద జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని వారు తెలిపారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రకు ప్రజల నుండి కూడా పెద్దఎత్తున మద్దతు లభిస్తుందని వారు అన్నారు. జోడో యాత్రకు తరలివెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ఎంపిటీసీ నాగులు, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, భానుచందర్, కిషన్, బైరం కుమార్, బొట్లబాబు, సుధాకర్‌రెడ్డి, ద్యాగల శ్యాములు, కాముని సురేందర్, లక్ష్మణ్‌నాయక్, కీర్తి స్వామి, కమల నాయక్, గడిల నగేష్, రాజు, బాకృష్ణ, శంకర్, ఎల్లం, శ్రీను తదితరులు ఉన్నారు.

**నిజాంపేట నుంచి..**

**నిజాంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రలో భాగంగా మెదక్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్‌లో ప్రవేశిస్తున్న రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కనగారి లింగంగౌడ్, మండల కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో యువకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్‌జోడోయాత్ర అంటే భారత సమైక్యత కోసం అందరూ కలిసి ఉండాలని నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు పోవడం ఖాయమన్నారు. ఇదే స్పూర్తితో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత్రిక మారుతి, నసీరొద్దిన్, పంజా మహేందర్, మధుసూదన్‌రెడ్డి, చింతల స్వామి, ఆకుల బాలయ్య, నరేందర్, కాకి రాజయ్య, మోహన్‌రెడ్డి, ప్రవీన్‌రెడ్డి, నారాగౌడ్, బోయిని చంద్రం, విఠల్, మ్యాదరి రాజు, వినోద్, వెంకట్ పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

**-ఆరోగ్యానికి అండగా ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి**

**-రాష్ట్ర మంత్రి తన్నీరురు హరీష్ రావు**

**సిద్దిపేట, ప్రభాత వార్త ప్రతినిధి:** సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికిలో అన్ని రకాల వైద్యులు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. ఆసుపత్రి వైద్యంకై వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టలేని నిరుపేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉడుత భక్తిగా ముఖ్యమంత్రి సహయ నిధి సాయం అందిస్తున్నట్లు మంత్రి హరీష్ రావు చెప్పారు. సిద్దిపేట పట్టణ ంలో క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 161 కుటుంబాలకు రూ.51 లక్షల 56 వేల 350 కలిగిన చెక్కులను లబ్ధిదారులకుల మంత్రి హరీష్ రావు శనివారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య నిపుణులు, అన్ని రకాల సౌకర్యాలు, మిషన్లు, పరికరాలు ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యేడాది ప్రభుత్వ వైద్య కళాశాలలో క్యాత్ ల్యాబ్ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. చివరి దశలో ఉన్న వృద్దులకు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఆలన కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఆర్థికంగా స్తోమత లేని వారికి ఆరోగ్య సేవలను అందించేగొప్ప కార్యక్రమమని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చేరే కంటే నిమ్స్ ఆస్పత్రిలో చేరితే ఎల్వోసి ఇప్పస్త అని మంత్రి తెలిపారు. ఆరోగ్యానికి అంగాగా ఆర్థిక బారోసాగా సీఎం సహయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ చెక్కులను వెంటనే బ్యాంక్ ఖాతాలో జమ చేసుకోవాలని తెలిపారు. చెక్కులను పొందేందుకు వచ్చిన ప్రతి లబ్ధిదారుడు కడుపు ని ండ అన్నం తిని పోవాలని కోరారు.

## రాహుల్ గాంధీకి విద్యార్థికి శుభాకాంక్షలు

**పుల్కల్, నవంబరు 5, ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రలో భాగంగా మండ లానికి చేరుకుని శనివారం ఉదయం పాదయాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీని మండలంలోని బొమ్మారెడ్డి గూ డెం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు రఘు నాయక్ తనయ శుభాకాంక్షలు తెలిపింది. విద్యార్థిని రాహుల్ గాంధీ ఆప్యాయంగా పలుక రించి విద్యను అంకిత భావంతో అందుకోవాలని సూచించారు.


రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ తనయ

## గుండెపోటులో యువకుడి మృతి

**పుల్కల్, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని కోడూర్ గ్రామానికి చెందిన మంగలి రవి గుండె పోటులో మృతి చెందిన సంఘటన ఇది. నిరుపేదైన రవి హేర్ కటింగ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం ఉదయం రవి చాతితో నొప్పిగా ఉండటంతో గొంగళూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఆస్పత్రికి వెళ్లాని ఆస్పత్రి బాధ్యులు సలహా ఇవ్వడంతో సంగారెడ్డికి వెళుతున్న క్రమంలో మార్గ మధ్యలో తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. రవి కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో అంతక్రియల కోసం గ్రామస్థులు తల కొంత వేసుకుని అంతక్రియలు నిర్వహించారు. మృతుడు రవికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. రవి కులుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిసి యువజన సంఘాల సమితి పుల్కల్ మండల అధ్యక్షులు రవీందర్ వినతి చేశారు.

## కేతకి ఆవరణలో దీపారాధన

**ఝరాసంగం, నవంబరు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వర ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్యదర్శి వెంకట నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఆవరణలో దీపారాధన చేశారు. ఆలయానికి చేరుకున్న వెంటన నారాయణ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజారులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో దీపాలను వెలగించారు.

## 7న కేతకిలో కార్తీక పౌర్ణమి పూజలు

**-ఆలయ ఇఓ శశిధర్**

**ఝరాసంగం, నవంబరు 5, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తారీఖున కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఓ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశంలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. యాదృచికంగా పరమేశ్వరుడికి ఇష్టదినమైన సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినం కావడంతో భక్తుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయని చెప్పవచ్చు. ఆలయంలో సోమవారం ఉదయం 11,30 గంటలకుస్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం ఆలయ ఆవరణలో దీపారాధన, అమృత గుండంలో గంగాహారతి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

## అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే దంపతులు


అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, నవంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని నందిగామలో టిఆర్ఎస్ యువ నాయకులు దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి శరణం అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి దంతపులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, జడ్పీటిసి సభ్యులు సుప్రజా వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు దశరథ్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముచ్చర్లలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**హత్నూర, నవంబర్ 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ అధ్యక్షులు వావిలాల నర్సింలు, జెడ్పీటీసీ సభ్యులు పొట్లచెరువు ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. గ్రామస్థులు, రైతుల కోరిక మేరకు హత్నూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని తుమ్మలచెరువు కిందగల మైదానంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోరి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడిపిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు తీగల బుచ్చిరెడ్డి, హత్నూర పిఏసిఎస్ చైర్మన్ న్యారటి దుర్గారెడ్డి, సీఈఓ శ్రీనివాస్, తెరాస మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కిషన్‌రావు, సర్పంచ్ అనితాయాదగిరి, పెద్దచెరువు నీటిసంఘం చైరర్మన్ కర్రే సత్తయ్య, పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు కాషయ్యస్వామి, పాల్గొన్నారు.

### పాలీక్యాబ్ గ్రీన్ వైర్ వినియోగంపై విస్తృత ప్రచారం

దేశంలో కేబుల్స్,వైర్‌ల్యాండ్ స్కేప్‌ను సమూలంగా మార్చడానికి సిద్ధం కావడంతోపాటు తమ తాజా తెలివిజన్ కమర్షియల్‌ను ప్రముఖ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ విడుదల చేసింది. దీనిద్వారా ప్రతి ఒక్కరి భద్రత సంక్షేమం కోసం తమ పాలీక్యాబ్ గ్రీన్ వైర్ వినియోగాన్ని ప్రచారం చేస్తుంది. ఎక్స్‌ట్రా సేఫ్ వైర్ అంటే ఎక్స్‌ట్రా సేఫ్ డ్రీమ్స్ అంటూ చేస్తోన్న పాలీక్యాబ్ ప్రచారం వినూత్నంగా ఉంది. ఈ సందర్భంగా పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అధ్యక్షుడు నీలేష్ మలానీ మాట్లాడుతూ వైర్స్,కేబుల్స్ విభాగంలో వైవిధ్యమైన మార్కెట్ అగ్రగామిగా నిలువడంతో పాటు విస్తృత శ్రేణి ప్రశంసలను సైతంపాలీక్యాబ్ ఇండియా పొందిందన్నారు.